ప్రజాశక్తి

మంగళవారం 21 మార్చి 2023 | 5 | అనంతపురం



నేడు బివి.రాఘవులు రాక

సింగమనేని స్మారకోపన్యాసం



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు మంగళవారం నాడు అనంతపురం రానున్నారు. సాయంత్రం 5-30 గంటలకు అనంతపురం లలిత కళాపరిషత్‌లో జరిగే సింగమనేని స్మారకోపన్యాసం కార్యక్రమంలో ఆయన ప్రసంగించనున్నారు. 'స్వతంత్ర గొంతుకలు, నిరసన గళాలపై పెరుగుతున్న అసహనం - ఏం చేయాలి' అన్న అంశంపై రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు.

అభివృద్ధిని మరచిన ముఖ్యమంత్రి

- నాలుగేళ్లలో నాలుగు పనులు కూడా చేయలేదు..
- బీసీ, మైనార్టీలకు సమాన అవకాశాలు కల్పిస్తాం
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్



పాదయాత్ర సందర్భంగా మహిళా కూలీలతో నారా లోకేష్

ప్రజాశక్తి-కదిరి టౌన్/నల్లచెరువు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు గడిచినా కనీసం నాలుగు అభివద్ధి పనులు చేయని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కదిరి నియోజకవర్గంలో సోమవారం 48వ రోజు కొనసాగింది. మండల పరిధిలోని జోగన్నపేట విడిది కేంద్రం నుంచి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 48వ రోజు సోమవారం ఉదయం10-30గం॥లకు ప్రారంభం అయ్యింది. అల్లుగుండు వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు లోకేష్‌కు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. మొటుకుపల్లి గ్రామం వద్ద దివ్యాంగ పిల్లలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌలేపల్లి వద్ద కూడా లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో బీసీలతో ముఖాముఖి కార్యక్రమం, ముస్లిములతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నల్లచెరువు నుంచి కదిరి మండలంలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించింది. కదిరి పట్టణం పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన బీసీలు, ముస్లింల ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. బీసీలు ముస్లింలు ఆ వర్గాల సమస్యలను ఆయన దష్టికి తీసుకొచ్చారు. వీటిపై లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం



మహిళతో మాట్లాడుతున్న లోకేష్

అధికారంలోకి రాగానే బీసీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేస్తామని, దామాషా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీసీల పక్షపాతిగా గొప్పలు చెప్పుకుంటున్న కట్టింగ్, ఫిట్టింగ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్ట పరిహారం, వంటి పథకాలు అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ డ్రిప్ ఇరిగేషన్, ఉద్యాన పంటల కోసం ప్రోత్సాహకం అందజేస్తామని భరోసా కల్పించారు. ముస్లిములకు దుల్హన్ పథకం, విదేశీ విద్య, మైనార్టీ కమ్యూనిటీ హాల్లో, కదిరిలో మైనార్టీల కోసం, వర్ఫ్ బోర్డ్ ఆస్తులు పరిరక్షిస్తామని చెప్పారు. డిగ్రీ, డీఎడ్, విదేశీ విద్య అభ్యసించే విద్యార్థులకు విదేశీ విద్యా పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థికి డిక్లరేషన్ ఫామ్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిక దక్కుతుందన్నారు. లోకేష్ పాదయాత్రకు స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్ బాషా, పరిటాల శ్రీరామ్, సవితమ్మ,, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బీసీ, మైనార్టీ నాయకులు, టిడిపి మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అరెస్టు అన్యాయం

మేధావుల తీర్పుతోనైనా మార్పు రావాలి - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కనీస వేతనాలతోపాటు పలు సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన చలో విజయవాడను విఫలం చేసేందుకు అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ అన్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద ఆందోళన చేపట్టారు. అంతకు మునుపు గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, కల్లుండి చూడలేని ప్రభుత్వానికి గాంధీ బుద్ధి ప్రసాధించాలని కోరారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి మేధావులు గుణపాఠం నేర్పేలా ఓడించారని హెచ్చరించారు. ఆ తీర్పు తర్వాతనైనా ప్రభుత్వానికి సిగ్గు రావాలని సూచించారు. హక్కుల అమలు, సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిరసన తెలియజేయడానికి రాష్ట్రం నలుమూల నుంచి విజయవాడకు చేరుకున్నారని తెలిపారు. రైల్వేస్టేషన్‌లు, బస్టాండ్‌లు, ఇతర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ అడ్డగించి వేలాది మందిని అరెస్టులు చేయడం అన్యాయంగా ఉందన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి వారిపై దౌర్జన్యంగా వ్యవహరించడం గర్హనీయంగా ఉందన్నారు. న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్‌తో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 1 జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలన్నారు. డిఎ చెల్లించాలని, ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవుల అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శులు వెంకట నారాయణ, ముర్తుజా, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం.నాగరాజు, సిఐటియు



నగరంలోని గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగ్‌వాడీలు, సిఐటియు నాయకులు

నాయకులు గురురాజు, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, శివ, నాగరాజు, శివప్రసాద్, లక్ష్మీనారాయణ, చలపతి, నాగేంద్ర, ఆదినారాయణ, అంగన్‌వాడీ కార్మికుల యూనియన్ నాయకులు రుక్మిణి, యశోదమ్మ, రమాదేవి, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ ఇంటర్ పరీక్షకు 987 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఆర్ఐఒ సురేష్‌బాబు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం సోమవారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షకు 987 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐఒ సురేష్‌బాబు తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 32,514 వేలమంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 31,527వేల మంది హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా 99 పరీక్ష కేంద్రాల్లో ఒకేషనల్ కోర్సు ఇంగ్లీష్-1 సబ్జెక్ పరీక్షకు 2623 మందికి 2448 మంది హాజరయ్యారు. జనరల్ కేటగిరీలో నిర్వహించిన పరీక్షకు 29,891 మందికి 29,038 మంది హాజరయ్యారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీసు లేవని ఆర్ఐఒ తెలిపారు. సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, డిఇసి మెంబర్లు, హైపవర్ కమిటీ మెంబర్లు, జిల్లా అబ్జర్వర్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పోలీసులు పరీక్ష కేంద్రాలు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీసత్యసాయి కార్మికుల సమ్మె విజయవంతం

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చలు సఫలం

పంపులను ఆన్ చేసిన కార్మికులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికులకు గ్రాట్యూటీ, బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె విజయవంతమైంది. ఈనెల 17వ తేదీ నుంచి కార్మికుల సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కార్మిక సంఘాలతో సోమవారం స్థానిక పీఏబిఆర్ డ్యాం వద్ద చర్చలు నిర్వహించారు. గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర డిమాండ్లు పరిష్కరించేందుకు రాతపూర్వకంగా హామీలు ఇస్తూ, తక్షణమే పరిష్కరించే అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో చర్చలపై సానుకూలంగా స్పందించిన కార్మికులు సమ్మెను విరమించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ రామారావు, ఏఇ భార్గవ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, శ్రీసత్యసాయి కార్మికుల యూనియన్ నాయకులు శ్రీరాములు, తిప్పేస్వామి తదితరులు పాల్గొని సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పంపు మోటార్లను కార్మికులు ఆన్ చేసి నీటి సరఫరాను ప్రారంభించారు. తమకు సహకరించిన అధికారులు, ప్రభుత్వ పెద్దలకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. తమను ఐక్యం చేసి పోరాటం కొనసాగించిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులుకు ధన్యవాదాలు తెలిపారు.



కార్మికులతో కలిసి నీటి పంపులను ఆన్ చేస్తున్న అధికారులు

పప్పుశనగ కొనుగోలు కేంద్రాల తనిఖీ



పప్పుశెనగ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థ నాఫెడ్ నోడల్ అధికారి జయంత్‌కుమార్, మార్క్‌ఫెడ్ డిఎం గీత

అనంతపురం : జిల్లాలో ఏర్పాటు చేసిన పప్పుశెనగ కొనుగోలు కేంద్రాలను కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థ నాఫెడ్ నోడల్ అధికారి జయంత్‌కుమార్, మార్క్‌ఫెడ్ డిఎం గీత తనిఖీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన శనగలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి క్వింటాకు కనీస మద్దతు ధర రూ.5335గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు విధిగా శనగలను జల్లెడ పట్టుకుని వ్యర్థ పదార్థాలు ఒక శాతం మించకుండా నాణ్యమైన సరుకును మాత్రమే రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ కొనుగోలు సెంటర్లకు తరలించాలని కోరారు. ఈకార్యక్రమంలో మడ్డిపల్లి సిఇఒ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, జూటూరు సిఇఓ, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి వెళ్లి మోడీ ప్రభుత్వాన్ని నిలదీద్దాం..

5న ఢిల్లీకి తరలిరండి..జీపుజాతాలో నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రధాని మోడీ ప్రభుత్వాన్ని నిలదీద్దామని సిఐటియు నాయకులు నాగభూషణ్, వ్యకాసం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బాలరంగయ్య పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, రైతుసంఘం, వ్యకాసం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన జీపుజాతా సోమవారం గుంతకల్లుకు చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అత్యంత ధనవంతులైన అంబానీ, అదానీల సేవలో మునిగిపోయి కార్మిక, కర్షకుల, వ్యవసాయ కూలీల, ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. నాడు కార్మికులు రక్తమొడ్చి సాధించుకున్న చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం బాధాకరమన్నారు. ఆయా వర్గాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, సిఐటియు నాయకులు సాకే నాగరాజు, తిమ్మప్ప, రామునాయక్, జగ్గలి రమేష్, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ : బిజెపిని భూస్థాపితం చేసేలా వచ్చేనెల 5న తలపెట్టిన చల్లో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు సిఐటియు, రైతుసంఘం, వ్యకాసం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన జీపుజాతా సోమవారం విడపనకల్, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా చేసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం సహాయ కార్యదర్శి మధుసూదన్, డివైఎఫ్ఐ నాయకులు నరసింహారెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగభూషణ్, రైతుసంఘం జిల్లా నాయకులు జ్ఞానమూర్తి, రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ, వజ్రకరూరు సిపిఎం మండల కన్వీనర్ విరుపాక్షి, నాయకులు సుధాకర్, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకులు రంగమ్మ, భీమలింగమ్మ, సుంకమ్మ, కళాకారుల సంఘం నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : సిఐటియు, రైతు, కౌలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య పిలుపునిచ్చారు. ఈనెల 16న సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా సోమవారం గుత్తికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ధరలను అరికట్టాలన్నారు. ఆహార, నిత్యావసర వస్తువులపై జీఎస్టీని ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్సైడ్, సీలింగ్ భూములను పేదలకు పెంచాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వడ్డీ లేని పంట రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగభూషణం, రైతుసంఘం నాయకులు నరసింహారెడ్డి, నాగరాజు, బి.రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.మున్ని పాల్గొన్నారు.

గార్లదిన్నె : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అదానీ, అంబానీ సేవలో మునిగితేలుతోందని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కౌలు రైతుసంఘం కార్యదర్శి బాల రంగయ్య విమర్శించారు. సోమవారం గార్లదిన్నె మండల కేంద్రానికి చేరుకున్న జీపు జాతాలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన కనీసం ప్రజాస్వామిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలు రాస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెన్నారెడ్డి, రాముడు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు



ఉరవకొండలో సంఘీభావం తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

స్కిల్ హబ్‌ల ద్వారా నిరుద్యోగులకు శిక్షణ

25 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి - ఎన్ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసి), ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో అనంతపురం, గుంతకల్‌లో స్కిల్ హబ్‌లలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్రముఖ ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఎన్ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎన్ఏసి, ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో 18-35 సంవత్సరాల వయసు ఉన్న వారు డిగ్రీ, ఇంటర్, పదోతరగతి పాస్, ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతకు 3 నెలలపాటు కొత్త సాంకేతిక మెళకువలు ఉపయోగించి నాణ్యమైన శిక్షణ ఇచ్చి ఎన్‌డిసి సర్టిఫికెట్ అందించనున్నట్లు తెలిపారు. ల్యాండ్, సర్వేయర్ కోర్సుకు (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలి. ఎలక్ట్రీషియన్ (10వ తరగతి) ఉత్తీర్ణులై ఉండాలి. ప్లంబింగ్ అండ్ శానిటేషన్ (10వ తరగతి) ఉత్తీర్ణులైన, ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మార్చి 25వ తేది లోగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, అర్హత ధృవపత్రాలు, పాస్‌ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్ఏసి- స్కిల్ హబ్ సెంటర్, పాత రోడ్లు భవనాల శాఖ భవనం, సాయినగర్ 1,వ క్రాస్, అనంతపురంలో అందజేయాలని కోరారు.

జీవో 143, 32ను రద్దు చేయాల్సిందే..

డిఎంహెచ్‌ఓకు ఎన్జీవో సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉద్యోగులకు ఇబ్బందులకు గురి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 143 జిఓ, 32 జిఓలను రద్దు చేయాలని ఎపి ఎన్జీఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డిఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా కౌన్సిలింగ్ నిర్వహించి ఏఎన్ఎంలను జిల్లా కేంద్రం నుంచి సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే 143, 32 జిఓ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, మహిళా విభాగం ఛైర్మన్ జమీల బేగం, ఉపాధ్యక్షులు రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పుట్టపర్తి అద్యక్షులు రామ్ మోహన్, కదిరి అద్యక్షులు వేణుగోపాల్, వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



డిఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎపి ఎన్జీఓ సంఘం నాయకులు



రాయదుర్గం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా..

సిఐటియు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీల ఆందోళనలు

ప్రజాశక్తి-రాయదుర్గం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున అన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 20న చలో విజయవాడ కార్యక్రమం చేపడితే విఫలయత్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపేందుకు సిద్ధమవుతుండగా ప్రభుత్వం పోలీసులను ఉసగొలిపి ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులకు పాల్పడటం బాధాకరమన్నారు. వెంటనే అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, రాజకీయ వేధింపులను ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు జాబ్ క్యాలెండర్ నిర్ణయించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరిపడా చేయాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మేరీ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కార్యకర్తలు పెరుగుతున్న కూరగాయలు ఆకుకూరలు నిత్యావసర సరుకులతో ఏవిధంగా పిల్లలు, గర్భిణులకు ఆహారం సరఫరా చేయాలని ప్రశ్నించారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దార్ మారుతికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మేరీ, యూనియన్ నాయకులు రాధా, అనురాధ, శోభారాణి, మల్లక్క, ఉల్లిగమ్మ, చంద్రకళ, లతా, కృష్ణవేణి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నార్పల : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తే ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేయించడం సమంజసం కాదని సిఐటియు మండల కార్యదర్శి కుళ్లాయప్ప అన్నారు.అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామబద్ధంగా ఆందోళనలు చేయాలని చూస్తే అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు శ్రీదేవి, సుధామణి, రామాంజనమ్మ, మల్లేశ్వరి, రాజేశ్వరి, నాగేశ్వరి, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్ల గంగమ్మ, రేష్మా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యి పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు బి.తిమ్మప్ప, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు వెంకీ, అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

కణేకల్లు : చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు బలగాలతో ఎక్కడకక్కడే అక్రమ అరెస్టులకు పాల్పడటం సమంజసం కాదని సిఐటియు యూనియన్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేస్తే వైసిపి నాయకులు మద్దతు తెలిపేవారన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక అక్రమ అరెస్టులకు పాల్పడటం బాధాకరమన్నారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టులో ఉన్న వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం అందజేశారు.

గుత్తి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకోడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు అనుబంధ సంస్థ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.మున్ని, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శోభ, రత్న, భావమ్మ,పార్వతి, గంగ, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్‌ప్రసాద్ మాట్లాడుతూ సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. వీరి ఆందోళనకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయచౌదరి సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి నాయకులు ఉన్నం మారుతీచౌదరి, ఆర్టీ శివశంకర్, పాపంపల్లి రామాంజినేయులు, గోళ్ల వెంకటేశులు, శర్మాస్, శ్రీరాములు, గౌని శ్రీనివాసరెడ్డి, గొర్లగోవిందు, వెంకటేశులు, షామీర్, గోపీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు లక్ష్మీదేవి, పార్వతమ్మ, వరలక్ష్మి, యశోద, గోవిందమ్మ, తులసి, రాధ, వస్సూరమ్మ, వెంకటలక్ష్మి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు



గుత్తిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు



కళ్యాణదుర్గం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీలు

నేరాలు ఘోరాలు

వ్యక్తికి యావజ్జీవకారాగార శిక్ష

అనంతపురం : శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన నారాయణస్వామి హత్యకేసులో నేరం రుజువు కావడంతో అదేగ్రామానికి చెందిన వడ్ల రామగోపాల్‌కు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయ స్థానం, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి.తిరుమలరావు సోమవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన నారాయణస్వామిని అదేగ్రామానికి చెందిన వడ్ల రాంగోపాల్ 2021 ఫిబ్రవరి 2న విచక్షణారహితంగా నరికి చంపాడు. దీంతో శింగనమల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సిఐ విజయభాస్కర్‌గౌడు కేసు విచారించి న్యాయస్థానంలో ముద్దాయిపై ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగరాజ బాబు (బాబ్జీ) ప్రాసిక్యూషన్ తరుపున 13 మంది సాక్షులను పి.సి 422 సుంకన్న సాయంతో విచారించారు. అనంతరం న్యాయమూర్తి ఇరువర్గాల వాదనలు, కేసు పూర్వాపరాలు పరిశీలించి వడ్ల రాంగోపాల్‌పై హత్యానేరం రుజువు కావడంతో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కేసులో ప్రతిభ కనబరిచిన దర్యాప్తు అధికారి, ఎపిపి, కోర్టు కానిస్టేబుల్ సుంకన్నను ఎస్పీ ఫక్కీరప్ప అభినందించారు.

పలు ఇళ్లల్లో చోరీ

రాయదుర్గం : పట్టణంలోని పార్వతీనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పలు ఇళ్లు, హోటళ్లలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పార్వతీనగర్‌లోని సాకే వీరేష్, సర్ల వీరేష్ ఇళ్లలో తలుపు తాళాలు పగలగొట్టి కృష్ణ ఇంట్లో బీరువాలో దాచిన పొదుపు సంఘానికి సంబంధించిన రూ.14 వేలు, వీరేష్ ఇంట్లో రూ.3వేలు చోరీ చేసినట్లు బాధితులు వాపోయారు. అలాగే శాంతినగర్‌లోని బ్రాంచిపోస్టుకు ఇరువైపులా ఉన్న మూడు హోటళ్లలో కూడా చోరీకి ప్రయత్నించారు. అయితే హోటళ్లు కావడంతో ఏమీ లభించలేదు. మరో ఇంటి బయటి తలుపు తాళాన్ని దొంగలు విరగ్గొట్టినప్పటికీ ఇంటి లోపల మరో తలుపునకు తాళం వేసి ఉండటంతో వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. వేసవి కాలం కావడం, విద్యుత్ తరచూ అంతరాయం ఏర్పడుతుండటంతో అర్ధరాత్రి తర్వాత మూడు గంటలలోపు చోరీ జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు గతంలో రోజూ రెండుసార్లు సైరన్ మోగిస్తూ, విజిల్ వేస్తూ వచ్చేవారని, ఇప్పుడు పోలీస్‌సైరన్ వినిపించడం లేదన్నారు. దీంతో దొంగలు సులభంగా చోరీలకు పాల్పడ్డారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి పట్టణంలో గస్తీ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

నేడు శైలజానాథ్ పర్యటన

పుట్లూరు : అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు పిసిసి మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ మంగళవారం మండలానికి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాపరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నారా లోకేష్‌ని కలిసిన 'దండు'

శింగనమల : కదిరిలో సాగుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం జోగన్నపేట బహిరంగ సభాస్థలిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కలిశారు. ఇందులో భాగంగా మండలంలోని పలు విషయాలను ఆయనకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువత పార్టీకి చాలా అవసరమన్నారు. కావున మరింత ఉత్సాహంతో పని చేసి 2024లో చంద్రబాబును సిఎంను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

శింగనమల : మండలంలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ ఈశ్వరమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్పయాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పెద్ద నాగముని, మాజీ ఎంపిటిసి చిక్కాల చంద్రాయుడు, ఓబుళపతి, నారాయణ, లోలూరు నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి

ఉరవకొండ : ప్రముఖ సంఘ సంస్కర్త, సమసమాజ నిర్మాణ ప్రదాత బసవేశ్వరుని విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని ఉరవకొండ పంచాయతీ ఇఒ గౌస్‌సాహెబ్‌ను తాలూకా వీరశైవ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం పంచాయతీ ఈవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ఆరాధ్య దైవమైన బసవేశ్వరుడి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయాలని తమ సంఘం నిర్ణయించిందన్నారు. అందుకోసం స్థలం కేటాయించి సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం తాలూకా అధ్యక్షుడు బుక్కీట్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పాల్తూరు శంకర్, సెక్రెటరీ వీరప్ప, డైరెక్టర్లు రాజన్న, రుద్రప్ప, నటరాజ, నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న గేట్స్ కళాశాల ప్రతినిధులు

గేట్స్ కళాశాలకు అరుదైన గౌరవం

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ వినియోదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో మానవ హక్కుల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన అవార్డు ఉత్సవాలు జరిగాయి. ఇందులో భాగంగా విద్యారంగం, సమాజాభివృద్ధికి గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల చేసిన విశిష్ట సేవలకు గుర్తింపు దక్కింది. 2022వ సంవత్సరానికి గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ప్రతినిధులచే గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల రఘునాథ్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి అవార్డును అందుకున్నారు. అరుదైన గౌరవం లభించడం పట్ల కళాశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

పోలీస్ 'స్పందన'లో 81 అర్జీలు

అనంతపురం సిటీ : నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలమూలల నుంచి విచ్చేసిన ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా దాదాపు 81 మంది బాధితులు తమ బాధలు, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకున్నారు. ప్రతి పిటీషనర్‌తో ఎస్పీ నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు. ఈ అర్జీల్లో భూతగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, చిన్న, చిన్న రస్తా వివాదాలు, తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.



బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ ఫక్కీరప్ప

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీవో-1

ప్రతిపక్షాల ఆందోళన

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపట్టే ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల గొంతు నొక్కేందుకే సిఎం జగన్ జీవో-1ని తీసుకొచ్చాడని సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, బీఎస్పీ, జైభీమ్ పార్టీల నాయకులు విమర్శించారు. జీఓ 1ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి.మహేష్, బీఎస్పీ నాయకులు శ్రీనివాసరాజు, టిడిపి నాయకులు ఫజులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు బ్రిటిష్ కాలం నాటి ఆంక్షలు విధించేందుకు జీవో ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాకే నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి రాముడురాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు మల్లయ్య, గురుస్వామి, భాస్కర్, సూరి, ఎఐఎస్ఎఫ్ నాయకులు వేణు, వినోద్, చంద్ర, వంశీ, నందు, టిడిపి కౌన్సిలర్ షరీఫ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆనంద్, నరసింహులు, జనసేన బండిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి
దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-పుట్లూరు

అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ గాలివానకు మండలంలో దెబ్బతిన్న పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంట నష్టం వివరాలను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, పుట్లూరు సర్పంచి ఓబులేసు, తక్కలపల్లి సర్పంచి మహేశ్వర్‌రెడ్డి, జంగంరెడ్డిపేట సర్పంచి రామాంజులరెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ సుమతి, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని కడవకల్లు, ఓబులాపురం, దోసలేడు, మడ్డిపల్లి, చెర్లోపల్లి, మడుగుపల్లి, వెలుట్ల, కుమ్మనమల తదితర గ్రామాల్లో దెబ్బతిన్న అరటి, మొక్కజొన్న, టమోటా, దానిమ్మ తదితర పంటలను నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణి శ్రీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుల వివరాలను తెలుసుకుని ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోమటికుంట కులశేఖర్‌రెడ్డి, కడవకల్లు గోవర్ధనరాజు, ఓబుళాపురం శ్రీనివాస్‌నాయుడు, చెర్లోపల్లి రవికుమార్‌నాయుడు, రామచంద్రనాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని టిడిపి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదినారాయణరెడ్డి, రవిచంద్రనాయుడు, లక్ష్మయ్య, ఓబులనాయుడు, మల్లేపల్లి చంద్ర, నాగేశ్వరరెడ్డి, శివ నారాయణరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నరసింహ, నాగసుబ్బారాయుడు, నారాయణరెడ్డి, నాగరంగయ్య, సూర్యనారాయణ, గంగయ్య, రామాంజి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్, వైసిపి మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, సహకార సంఘం ఛైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎస్ఐ రాఘవరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వర్షానికి దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఒ నాగమణి

పాఠశాల తనిఖీ

గుమ్మఘట్ట : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఇఒ నాగమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, మధ్యాహ్నం భోజనం, సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని ఆమె రుచి చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హోండా బిగ్ వింగ్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక రుద్రంపేట నుంచి బెంగళూరు హైవేలో నూతనంగా నిర్మించిన హోండా బిగ్ వింగ్ షోరూమ్‌ను హోండా ప్రీమియం మోటార్ సైకిల్ సెక్షన్ మేనేజర్ వెంకటరమణన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 సీసీకి పైబడి వాహనాలకు ప్రత్యేకమైన షోరూంను అనంతపురం రుద్రంపేటలోని బెంగళూరు హైవేపై ప్రారంభించినట్లు తెలిపారు. ఈ షోరూం నందు హోండా హినెస్ సిబి 350 ఆర్ఎస్, సిబి 300 ఎఫ్, సిబి 300 ఎఫ్, సిబి 300 ఆర్ వంటి మోటార్ సైకిళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. వీటిలో సిబి 300 ఎఫ్‌కు ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షోరూం అధినేత నిర్వాహకులు మల్లికార్జున మాట్లాడుతూ హోండా సంస్థ ప్రజలకు అత్యాధునిక హంగులతో ఆధునిక ఫీచర్లతో ప్రీమియం మోటార్ సైకిళ్లను అందిస్తోందన్నారు. ఇప్పటికే తమ సుదీర్ఘకాలంగా మోటార్ సైకిల్ రంగంలో ప్రజల ఆదరణతో సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్‌వర్క్ డెవలప్‌మెంట్ అమిత్ దత్త, హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ఏరియా ఇన్‌ఛార్జి లల్లాప్రసాద్, శివసాయి హోండా షోరూం యజమాని నాయని మల్లికార్జున , సేల్స్ మేనేజర్ శేషాద్రి సర్వీస్ మేనేజర్ షఫీ, పలువురు ప్రముఖులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొదటి వినియోగదారునికి తాళం అందిస్తున్న హోండా బిగ్ వింగ్ సంస్థ ప్రతినిధులు

టిడిపి విజయోత్సవ ర్యాలీ

ఉరవకొండ : రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు విజయం సాధించడంతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సూచన మేరకు సోమవారం టిడిపి ఆధ్వర్యంలో ఉరవకొండలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి బాణసంచా కాల్చి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత అర్థం అవుతుందన్నారు. 2024 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటనష్టం అంచనాపై సమీక్ష

నార్పల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల వానతో జరిగిన పంట నష్టంపై అంచానా వేసేందుకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ దివాకర్ అధ్యక్షతన మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒతోపాటు తహశీల్దార్ నారాయణస్వామి మాట్లాడుతూ మండల అధికారులు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో కలిపి మూడు నాలుగు టీంలుగా ఏర్పడి పంట నష్టం అంచనా వేయాలని సూచించారు. మండలవ్యాప్తంగా 1,322 ఎకరాల్లో అరటి, 260 ఎకరాల్లో మామిడి, 290 ఎకరాల్లో చీనీ, 20 ఎకరాల్లో బొప్పాయి, 12 ఎకరాల్లో టమోటా, 474 ఎకరాల్లో మొక్కజొన్న, 125 ఎకరాల్లో వేరుశనగ, 80 ఎకరాల్లో వరి, 15 ఎకరాల్లో ఉద్దుల పంటలు ధ్వంసమైనట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. క్షేత్రాస్థాయిలోకి వెళ్లి ఇంకా ఏమైనా పంట నష్టం జరిగి ఉంటే అంచనాలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, ఎస్ఐ రాఘవరెడ్డి, విద్యుత్ ఎఇ రఘునాథ్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ రవీంద్రనాథ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఎపిఒ ఓబన్న, ఎపిఎం తిప్పమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



వర్షానికి దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దవడుగూరు : మండలంలో రెండురోజుల పాటు కురిసిన ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పలు పంటలను సోమవారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. చిన్నవడుగూరు, మేడిమాకులపల్లి, పెద్దవడుగూరు, దిమ్మగుడి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారిణి మల్లీశ్వరి, ఎఈవో సునీత తదితరులు పాల్గొని ఇక్కడి 498 మంది రైతులకు సంబంధించిన జొన్న, కొర్ర, వరి, వేరుసెనగ, మొక్కజొన్న పంటలు సుమారు 138 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. వీటిని ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు ఏవో మల్లీశ్వరి తెలిపారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్మలామురళి

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలామురళి మాట్లాడుతూ గట్టు గణేష్ బాబు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన తల్లి వెంకటేశ్వరీ అన్నదానానికి సహకారం అందించారన్నారు. మన మధ్య లేని వ్యక్తుల గుర్తుగా అన్నదానం చేసి పేదల ఆకలి తీరిస్తే దేవుని సేవతో సమానంమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఓబుళపతి, సుబ్రమణ్యం, కిష్టప్ప, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఫేర్‌వెల్ డే



విజయసంకేతం చూపుతన్న శ్రీచైతన్య కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు

అనంతపురం : నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం స్థానిక జిఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రిన్సిపల్ పర్వీన్ అధ్యక్షతన ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సుబ్బారెడ్డి, తిరుమలేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ పర్వీన్ మేడం, ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఎటిపి 7వ బ్రాంచ్ డీన్ చంద్రమోహన్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం సభ్యులు పాల్గొన్నారు.

పదునైన కవిత్వానికి చిరునామా 'ఉద్దండం'

ఉగాది పురస్కారంతో సత్కారం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

"సమాజాన్ని ప్రభావితం చేసే రచనలు చేస్తున్న యువ కవి డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ పదునైన కవిత్వానికి చిరునామా అని సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ ప్రశంసించారు. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో బెంగళూరులోని కళ్యాణ్ నగర్ ఇండో ఏషియన్ విద్యా సంస్థల సెమినార్ హాల్లో శోభకతు నామ ఉగాది జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం నాగారెడ్డిపల్లికి చెందిన యువ కవి, తెలుగు పరిశోధకుడు డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్‌ను 'ఉగాది జాతీయ పురస్కారం 2023 ' ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య చైర్మన్ బి.మాల్యాద్రి సభకు అధ్యక్షత వహించారు. ఇండో ఏషియన్ విద్యాసంస్థల అధినేత ప్రొఫెసర్ ఏకాంబరం నాయుడు, బెంగళూరు విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి కళ్లే వెంకటేశ్వర శాస్త్రి, అధ్యక్షులు వెంకట చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


పురస్కారం అందుకుంటున్న ఉద్దండం చంద్రశేఖర్

గోనుగుంట్ల విజయ్‌కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన గోనుగుంట్ల విజయ్కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎంపిక కావడంతో ధర్మవరంటీడీపీ కార్యాలయంలో ఆయనను టీడీపీ నాయకులు సన్మానించారు. సోమవారం ధర్మవరంకు విచ్చేసిన గోనుగుంట్ల విజయ్కుమారు 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాదానాయుడు, మండలఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి నాయకులు గంగాధర్, అం జి, అంకన్న, కాయలరామంజి,లక్ష్మీపతి, రాజు, శీన,రవి, అమర, సాయి, చిన్ననరసిం హులు శాలువాతో కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోనుగుంట్ల విజయకుమార్ మాట్లాడుతూ... త్వరలో ధర్మవరం నియోకవర్గంలో అడుగుపెడుతున్న నారాలోకేశ్ యువగళం పాదయాత్రను విజయవంతంచేసే ప్రతి కార్యకర్త కషిచేయాలని సూచించారు.


టీడీపీ కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

నోరు శుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఉరవకొండ

నోరు శుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాకెట్ల ప్రభుత్వ వైద్యాధికారులు పావని, దంత వైద్యులు రాజేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని అమిద్యాల స్కూల్‌లో ప్రపంచ నోటి ఆరోగ్య దినం (ఓరల్ హెల్త్ డే)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికైతే నోరు శుభ్రంగా ఉంటుందో వారి శారీరిక ఆరోగ్యం బాగుంటుందన్నారు. పళ్లు గార పట్టడం, పుచ్చిపోవడం, రాలిపోవడం వంటి సమస్యల కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని వివరించారు. ఆహార పదార్థాలు నమిలేటప్పుడు నొప్పి పుట్టడం, సరిగా నమలకపోవడం వల్ల అజీర్తి, కడుపు నొప్పితోపాటు అనీమియా లాంటి రక్తహీనత సమస్యలు వస్తాయన్నారు. దంత వైద్యురాలు రాజేశ్వరీదేవి అనారోగ్య సమస్యలు ఉన్న 25 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వైద్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండి షఫీ,సచివాలయ ఏఎన్ యంలు కోమల,చాముండేస్వరి,సిఓ భగవాన్ దాస్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : విద్యార్థులు పళ్లను జాగ్రత్తగా శుభ్రం చేసుకోవాలని డాక్టర్ బాలాజీనాయక్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని మారంపల్లి పాఠశాలలో పంటి ఆరోగ్య పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పళ్ల శుభ్రం, లేకుంటే కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నోటిని శుభ్రం చేసుకునేటప్పుడు పేస్టు కలిగిన బ్రష్‌ని పంటి ముందు భాగాన చిగుళ్లకు తగలకుండా పైనుంచి కిందకు వృత్తాకారంలో బ్రష్ చేయాలని సూచించారు. అలాగే నోటి లోపల భాగంలో బ్రష్ చేసేటప్పుడు కూడా బ్రష్ అన్ని పన్నులకు తగిలేటట్లుగా రబ్ చేయాలన్నారు. దవడ భాగంలో చాలా సున్నితమైన భాగం కనుక బ్రష్ చాలా జాగ్రత్తగా దవడ పళ్ల పైభాగనా రుద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మనోహర్, సూర్యనారాయణ, ఉఎన్ఎం కళావతి, ఆశావర్కర్ అంజలీబాయి, మహిళా పోలీస్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పావని

వైద్య విద్య ద్వారా ప్రజలకు సేవ చేయాలి

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి - నృత్యాలతో హోరెత్తిన ఆడిటోరియం

ప్రజాశక్తి-అనంతపురం

వైద్య విద్యనభ్యసిస్తున్న మెడికోలు చదువు పూర్తయిన తర్వాత ప్రజలకు సేవలు చేయాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. సోమవారం స్థానిక మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విద్యను ఎంతో భక్తిశ్రద్ధలతో చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా, సంస్కారవంతమైన విలువలతో కూడిన వైద్య వృత్తిని చేపట్టినప్పుడే మీ వల్ల ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. సమాజానికి సేవ చేసే మహాభాగ్యం డాక్టర్‌గా మీకు ఆ దేవుడు ప్రసాదించారన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల నాణ్యమైన వైద్య విద్య బోధనలో, సీనియర్ల సలహాలతో, ఉత్తమ జనాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఎన్ని కోట్లు సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఎన్ని లక్షల మందికి వైద్య వత్తి ద్వారా జీవితాన్ని ప్రసాదించామన్నదే ముఖ్యమని తెలిపారు. వైద్య విద్యార్థిని విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను అతిథులు అందించారు. తర్వాత ఆటల పోటీల్లో, ఫైన్ ఆర్ట్స్ పోటీల్లో, ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన వారికి మూడువందలకు పైగా బహుమతులను అతిధులు చేతుల మీదుగా మెడికోలు అందుకున్నారు. ఆ తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పరిణిత సాయి ప్రదర్శించిన మహిషాసుర మర్ధిని కూచిపూడి నృత్యం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కెఎల్ సుబ్రహ్మణ్యం, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా, మెడికల్ కళాశాల డాక్టర్లు డాక్టర్ నవీన్ అహ్మద్, డాక్టర్ భీమసేన చారి, డాక్టర్ దుర్గ, డాక్టర్ సుహాసిని, డాక్టర్ శంకర్, డాక్టర్ శాంతిరెడ్డి, డాక్టర్ సరళ, డాక్టర్ భవాని, డాక్టర్ శైలజ, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సరోజ, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ నిహారిక, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అబ్దుల్ మజీద్, డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, డాక్టర్ సహజీర్, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథుతు, నృత్యం చేస్తున్న వైద్య విద్యార్థిని

ఓటమిని జీర్ణించుకోలేకనే దాడులు : టిడిపి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టభద్రుల ఎన్నికల్లో ఓటమిని చూసిన వైసిపి అసెంబ్లీ సాక్షిగ టిడిపి ఎమ్మెల్యేలపై దాడులకు పాల్పడినట్లు టిడిపి నాయకులు ఆరోపించారు. అసెంబ్లీలో జరిగిన దాడికి నిరసనగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించి టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఇ.రమేష్ కుమార్, రూరల్, లేపాక్షి, చిలుమత్తూరు, మండల కన్వీనర్లు అశ్వర్థ రెడ్డి, జయప్ప, రంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, వాణిజ్య విబాగం పార్లమెంట్ అధ్యక్షులు జెపికె.రాము, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, దుర్గా నవీన్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అమర్నాథ్, నాయకులు పరిమళ, నాగలింగారెడ్డి, మారుతీ ప్రసాద్, పూలకుంట సర్పంచు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసిపి ఎమ్మెల్యేల దాడి దుర్మార్గమైనదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలో విలకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో ఇలాంటి దారుణానికి వైసిపి నేతలు పాల్పడడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలన అంతా గుండాయిజంతోనే కొనసాగుతోందని దుయ్యబట్టారు. అసెంబీల్లో సోమవారం జరిగిన ఈ ఘటన రాష్ట్ర చరిత్రలో బ్లాక్‌డేగా నిలిచిపోతుందని చెప్పారు.

పెనుకొండ : టిడిపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామిపై అసెంబ్లీలో జరిగిన దాడిని నిరసిస్తూ శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బికె.పార్థసారథి ఆదేశాల మేరకు పట్టణంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. దళిత ఓట్లతో గెలిచిన జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దళిత నాయకుడు డోలా బాల వీరాంజనేయ స్వామి మీద దాడి చేయించటం దుర్మార్గం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఇదొక చీకటి దినం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి పాలడుగు చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, నాగరాజు, సుబ్బరాయుడు, సిద్దయ్య, పోతిరెడ్డి, బోయ గాయత్రి, నరసింహులు, బోయ అనిల్ కుమార్, రామకష్ణారెడ్డి, గణేష్ నాయక్, షమున్, నజీర్, శ్యామ నాయక్, ఆంజనప్ప, ఆంజనేయులు, సిద్దప్ప, నాగలూరు శివ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తనకల్లు : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అధికార వైసీపీ ఎమ్మెల్యేలు గూండాల మాదిరిగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకమని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్య దేవాలయం అయిన శాసనసభలోనే ఈ దాడి చేయడం చిగ్గుచేటన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ గూండాలు దాడికి పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ధర్మవరం టౌన్ : ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన టిడిపి దళిత ఎమ్మెల్యే బాలా వీరాంజనేయస్వామిపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడులు చేయడం అమానుషమని టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు తెలిపారు. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు విచక్షణ కోల్పోయి దాడులు చేసేదాకా వచ్చారన్నారు. దళిత ఎమ్మెల్యేపై దాడిచేసిన వైసీపీ ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బుక్కపట్నం : అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే బాల వీరాంజనేయులుపై దాడి హేయమైన చర్య అని ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షురాలు యశోద, టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డిలు తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేపై దాడికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేపై భౌతిక దాడి చేసిన వైసీపీ ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, జంగం వెంకటరాముడు, సయ్యద్‌బాషా, మీసాల మురళి కష్ణ, వాజిద్, కరణం శ్రీరాములు, సుధీర్, అక్కులప్ప, పెదరాశి నాగప్ప పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు: శాసనసభలో ఎమ్మెల్యేలు డోలా బాలవీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ఎదుట టిడిపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పిట్ల సుధాకర్, మండోజి ఆరిఫ్ ఖాన్, నిజాంవలి, అంజినప్ప, షబ్బీర్ అలీ, చాంద్‌బాషా, జయచంద్రారెడ్డి, సౌదీ నాగరాజు, షాను, కంచి సురేష్, వైదేహి, అబ్బులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


అంబేద్కర్ సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు